క్లుప్తంగా

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

హన్మకొండ: హనుమకొండలోని పలు ప్రాంతాల్లో ఈనెల 21న విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగనుందని ఎన్పీడీసీఎల్ హనుమకొండ టౌన్ డీఈ జి.సాంబరెడ్డి తెలిపారు. సబ్ స్టేషన్ నిర్వహణలో భాగంగా వడ్డెపల్లి సబ్‌స్టేషన్ ప్రాంతంలో ఉదయం 9 నుంచి 10.30 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.
హసన్‌పర్తి: చింతగట్టు సబ్‌స్టేషన్ పరిధిలోని అన్ని గ్రామాల్లో శనివారం ఉదయం 9గంటల నుంచి ఉదయం 11 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు డీఈఈ సామ్యా నాయక్ తెలిపారు. వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

జాతీయస్థాయి పోటీలకు కేవీ విద్యార్థి ఎంపిక



ఖిలా వరంగల్: భారత వాతావరణ శాఖ 150వ ఫౌండేషన్ డే సందర్భంగా ఇటీవల వాతావరణ శాఖ నిర్వహించిన రాష్ట్రస్థాయి పోటీల్లో కరీమాబాద్ చెందిన కేవీ పాఠశాల విద్యార్థిని రాచర్ల లక్ష్మీప్రసన్న పాల్గొని మొదటి ర్యాంక్ సాధించి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైందని పాఠశాల ప్రిన్సిపాల్ దాసి సతీష్‌మూర్తి తెలిపారు. ఈమేరకు లక్ష్మీప్రసన్నను ప్రిన్సిపాల్‌తో పాటు అన్నదేవర ప్రవీణ్‌కుమార్, డైరెక్టర్ దాసి రజిని అభినందించారు.

రాష్ట్రస్థాయి పోటీలకు హసన్‌పర్తి క్రీడాకారులు



హసన్‌పర్తి: రాష్ట్రస్థాయి బాక్సింగ్ పోటీలకు హసన్‌పర్తిలోని జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థి బి.వైష్ణవి, సెయింట్ మేరీస్ పాఠశాల విద్యార్థిని జి.రిక్షిక, నేతాజీ పాఠశాల విద్యార్థి ఎస్.దీక్షిత్ ఎంపికయ్యారు. ఇటీవల జేఎన్ఎస్ స్టేడియంలో జరిగిన జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొని రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించినట్లు కోచ్ పార్థసారధి వివరించారు. ఈనెల 21న హైదరాబాద్‌లో జరుగుతున్న రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా క్రీడాకారులను స్థానిక కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్, కోచ్ పార్థసారధి, శీలం నరేష్ అభినందించారు.

పేద విద్యార్థికి ఆర్థిక సాయం



వరంగల్: నగరానికి చెందిన మార్గం సత్యం అనారోగ్య సమస్యలతో మరణించారు. బాధిత కుటుంబ సభ్యులకు ఆర్థికసాయం అందజేసినట్లు వ్యాక్ సమైక్య ఫౌండేషన్ జనరల్ సెక్రటరీ – భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డాక్టర్ వన్నాల వెంకటరమణ తెలిపారు. రూ.10 వేల చెక్కును మార్గం చరణ్‌కు అందజేశారు. సముద్రాల పరమేశ్వర్, హరిశంకర్, గడల కుమార్, అపురూప సాయి, తిలక్, లక్ష్మణ్, మధు పాల్గొన్నారు.

కాంగ్రెస్ లీగల్ సెల్ కమిటీ నిలిపివేత

వరంగల్ లీగల్: ఇటీవల ప్రకటించిన హనుమకొండ జిల్లా కాంగ్రెస్ లీగల్ సెల్ కమిటీని తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకు నిలిపివేస్తూ రాష్ట్ర లీగల్ సెల్ చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

అన్ని వివరాలు అందజేయాలి

వరంగల్: గ్రేటర్ వరంగల్ 20వ డివిజన్ కాశిబుగ్గలోని కాశీ విశ్వేశ్వర రంగనాథస్వామి దేవాలయం ఖాతాలు, భక్తులు ఇచ్చిన కానుకలు, బంగారు, వెండి ఆభరణాల వివరాలు అందజేయాలని పాత కమిటీకి దేవాలయ ఈఓ ఎస్.వెంకట్రావు గురువారం నోటీస్ జారీ చేశారు. ఈ నోటీస్ కాశిబుగ్గలోని వాట్సాప్ గ్రూపులలో శుక్రవారం వైరల్ అయింది.

రాధికకు డాక్టరేట్



కేయూ క్యాంపస్: కాకతీయ యూనివర్సిటీ మ్యాథ్‌మెటిక్స్ విభాగం పరిశోధకురాలు బి.రాధికకు యూనివర్సిటీ డాక్టరేట్ ప్రకటించింది. స్టడీ ఆఫ్ వేవ్ ప్రాపగేషన్ ఇన్ పోరో ఎలాస్టిక్ స్ఫెరికల్ షెల్స్ అండ్ లాయర్డ్ మీడియా అనే అంశంపై సమర్పించిన పరిశోధనాత్మక సిద్ధాంత గ్రంథానికి రాధికకు డాక్టరేట్‌ను పరీక్షల విభాగం అధికారులు ప్రదానం చేశారు. వరంగల్ కిట్స్ ఇంజినీరింగ్ కళాశాల రిటైర్డ్ ప్రొఫెసర్ శ్రీహరిరావు పర్యవేక్షణలో రాధిక తన పీహెచ్‌డీ పూర్తిచేశారు.

అమిత్ షా వ్యాఖ్యలపై నిరసన



మడికొండలో నిరసన తెలుపుతున్న నాయకులు

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్.అంబేడ్కర్‌పై కేంద్ర మంత్రి చేసిన వ్యాఖ్యలపై దళిత, గిరిజన కుల, ప్రజా సంఘాల నాయకులు శుక్రవారం నిరసన తెలిపారు. నగర వ్యాప్తంగా అమిత్‌షా దిష్టిబొమ్మలను దహనం చేశారు.

– సాక్షి నెట్‌వర్క్

సమస్యలకు నిలయం.. డీకేనగర్



డీకేనగర్‌లో రోడ్డుపై పారుతున్న మురుగునీరు



కనీస సదుపాయాలు లేని కాలనీ



ఏపుగా పెరిగిన పిచ్చిమొక్కలు

- కనీస సౌకర్యాలు కరువు
- కాలనీ ఏర్పడి 18 ఏళ్లు.. ఇంకా అందని ఇళ్ల పట్టాలు

ఖిలా వరంగల్: కనీస సౌకర్యాలు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని దొడ్డి కొమురయ్య నగర్ (డీకే నగర్) కాలనీవాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ కాలనీ ఉర్సుగుట్ట ప్రధాన జాతీయ రహదారి పక్కనే ఉన్నప్పటికీ అభివృద్ధి చెందక ప్రజలు అనేక ఇక్కట్లు ఎదుర్కొంటున్నారు. సీపీఎం నగర కమిటీ ఆధ్వర్యంలో 18ఏళ్ల క్రితం డీకేనగర్ పేరుతో కాలనీ ఏర్పడింది. ఇక్కడ ఇళ్లులేని సుమారు 80 నిరుపేద కుటుంబాలు జీవనం సాగిస్తున్నాయి. ప్రజా ప్రతినిధులు, అధికారులు పట్టించుకోకపోవడంతో ఆ కాలనీ సమస్యలకు నిలయంగా మారింది.

ఎన్నిసార్లు విన్నవించినా బుట్టదాఖలే..

కాలనీలో డ్రెయినేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారడంతో స్థానికులు దుర్గంధంతో తల్లడిల్లిపోతున్నారు. అధ్వానంగా మారిన అంతర్గత రోడ్లపై ప్రమాదాలు జరుగున్నాయి. సమస్యలు పరిష్కరించి, అభివృద్ధి పనులు చేయాలని అధికారులకు ఎన్నిసార్లు వినతి పత్రాలు అందించినా వారు పట్టించుకోవడం లేదని ప్రజలు వాపోతున్నారు. ఎన్నికల సమయంలో తప్ప ఇతర సమయాల్లో రాజకీయ నాయకులు ఇటువైపు కన్నెత్తి కూడా చూడడం లేదని అంటున్నారు. ఖమ్మం జాతీయ రహదారి వెంట డ్రెయినేజీలు లేకపోవడంతో జనావాసాల్లోనే మురుగునీరు నిలుస్తోందని చెబుతున్నారు. అపరిశుభ్ర పరిసరాలతో తరచుగా రోగాల బారిన పడుతున్నామని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. తెలుపు రేషన్ కార్డు కలిగి ఉన్న ప్రతీ కుటుంబానికి ఇళ్ల పట్టాలు ఇవ్వాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

మౌలిక సౌకర్యాలు కల్పించాలి



కాలనీ ఏర్పడి 18ఏళ్లు కావస్తున్నా ఇప్పటి వరకు కనీస సౌకర్యాలు లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం. వీధిదీపాలు ఉన్నా వెలగడం లేదు. ప్రతి సంవత్సరం వర్షం వస్తే ఇళ్లు ఖాళీ చేసి వేరే చోటుకు వెళ్లాల్సి దుస్థితి వస్తోంది. జాతీయ రహదారి పక్కన డ్రెయినేజీ నిర్మించి వరదనీరు ప్రవాహాన్ని అరికట్టాలి.

– ఎండీ.హుస్సేన్, డీకే నగర్‌కాలనీ

సమస్యలు పరిష్కరించాలి



డ్రెయినేజీ వ్యవస్థ సరిగా లేక రోడ్డు పైన మురుగునీరు పారుతోంది. దాంతో దుర్వాసనతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం. అపరిశుభ్ర వాతావరణంతో పందులు, దోమలు, ఈగలు స్వైరవిహారం చేస్తున్నాయి. దాంతో విష జ్వరాల బారినపడి ఆస్పత్రుల పాలవుతున్నాం. అధికారులు, పాలకులు స్పందించి సమస్యలు పరిష్కరించాలి.

– లక్ష్మీనారాయణ, స్థానికుడు

కార్మిక భవనానికి నిధులు కేటాయించాలి

- సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు ఎస్.బాబు



సమావేశంలో మాట్లాడుతున్న సింగారపు బాబు

ఖిలా వరంగల్: ఆజంజాహి మిల్లు కార్మిక సంక్షేమ భవన నిర్మాణానికి ప్రభుత్వం నిధులు కేటాయించాలని కార్మిక ప్రజా సంఘాల నేత, సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు సింగారపు బాబు, సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ నేత ఆరెల్లి కృష్ణ డిమాండ్ చేశారు. వరంగల్ శివనగర్‌లోని ఏసీపీ రెడ్డినగర్‌లో వామపక్ష ప్రజా సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. ఆజంజాహి మిల్లు కార్మిక భవనాన్ని స్థలాన్ని పరిరక్షించాలని, అక్రమంగా కార్మిక భవనాన్ని కూల్చిన వస్త్ర వ్యాపారి నమశ్శివాయపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని కోరారు. సమావేశంలో కాశిం, గంగుల దయాకర్, అక్కెనపెల్లి యాదగిరి, నర్ర ప్రతాప్, జనగామ కుమారస్వామి, ప్రవీణ్, ఇనుముల శ్రీనివాస్, అరూరి కుమార్, ఆవుల ఉదయ్, ఆరెల్లి భిక్షపతి, సాంబయ్య, వీరస్వామి పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యల పరిష్కారమే ధ్యేయం



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న ఏబీవీపీ ప్రతినిధులు

కేయూ క్యాంపస్: విద్యారంగ సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ఏబీవీపీ అనేక పోరాటాలు చేస్తోందని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) జాతీయ కార్యవర్గ సభ్యుడు మాచర్ల రాంబాబు అన్నారు. కాకతీయ యూనివర్సిటీలో వివిధ కోర్సుల్లో నూతనంగా ప్రవేశాలు పొందిన విద్యార్థులకు క్యాంపస్‌లోని ఫిజిక్స్ విభాగంలోని వెంకట్రామయ్య సెమినార్ హాల్‌లో శుక్రవారం నిర్వహించిన స్వాగత సభలో ఆయన మాట్లాడారు. విద్యార్థులు తమ సమస్యలపై, హక్కులకోసం పోరాడాల్సిన అవసరం ఉందని గుర్తుచేశారు. సమావేశంలో యూనివర్సిటీ ఇన్‌చార్జ్ నిమ్మల రాజేష్, రాష్ట్ర పూర్వ కార్యదర్శి అంబాల కిరణ్, వరంగల్ విభాగ్ సంఘటన మంత్రి హర్షవర్ధన్, బాధ్యులు గట్టు ప్రశాంత్, రాజ్‌కుమార్, మల్లేశ్, సుజిత్, అరుణ్, ఉమాశంకర్, సుధాకర్, జగత్‌కృష్ణ, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారమే ఎజెండా



కాజీపేట: జెండాను ఎగురవేస్తున్న నాయకులు

కాజీపేట: ప్రజా సమస్యల పరిష్కారమే ఎజెండాగా పెట్టుకుని అవిశ్రాంత పోరాటం చేస్తున్న ఘనత భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ)కే దక్కుతుందని జిల్లా సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్ అన్నారు. కాజీపేట 63వ డివిజన్ ఆరుట్ల రాంచంద్రారెడ్డి (ఏఆర్ఆర్ నగర్) కాలనీలో పార్టీ 99వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కార్యదర్శి మునిగాల భిక్షపతి ఎర్రజెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో మాలోతు శంకర్ నాయక్, బండ్లోజు రాజమణి, మణెమ్మ, జ్యోతి, స్వరూప, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

రాంపూర్‌లో సీపీఐ ఆవిర్భావ దినోత్సవం

మడికొండ: సీపీఐ 99వ ఆవిర్భావ దినోత్సవాన్ని 46వ డివిజన్ రాంపూర్ గ్రామంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్ మాట్లాడుతూ 1925, డిసెంబర్ 26వ తేదీన ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని కాన్పూర్ పట్టణంలో సీపీఐ ఆవిర్భవించిందని అన్నారు. రైతాంగ సాయుధ పోరాట చరిత్ర, మలిదశ తెలంగాణ రాష్ట్ర సాధనలో పార్టీ ముఖ్య భూమిక పోషించిందని గుర్తుచేశారు. కార్యక్రమంలో పార్టీ మండల సహాయ కార్యదర్శి మాలోతు శంకర్, మంద సుమన్, మునిగాల భిక్షపతి, అయిలయ్య, దామెర వెంకటయ్య, కొయ్యడ కుమార్, మేకల మనోహర్, పద్మ, లక్ష్మి, వరలక్ష్మి, రజిత, స్రవంతి, తదితరులు పాల్గొన్నారు.

రెడ్డి సంఘం ఎన్నికలు ఏకగ్రీవం

హన్మకొండ అర్బన్ / న్యూశాయంపేట: రెడ్డి సంక్షేమ సంఘం, వరంగల్ డైరెక్టర్ల ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగినట్లు సంఘం అధ్యక్షులు మాదిరెడ్డి రవీందర్ రెడ్డి, కార్యదర్శి మెరుగు హనుమారెడ్డి తెలిపారు. ప్రతీ సంవత్సరం మూడో వంతు నిర్వహించే డైరెక్టర్ల ఎన్నికలో డైరెక్టర్లుగా మాదిరెడ్డి రవీందర్‌రెడ్డి, కాసర్ల వసుంధర, కుందూరు రమేష్‌రెడ్డి, మాదాటి వీరారెడ్డి, ముద్దసాని పద్మనాభ రెడ్డి, ఆలేటి నాగరాజురెడ్డి, మెరుగు హనుమారెడ్డి, బొల్లం విజయపాల్‌రెడ్డి, కటంగూరు రాంగోపాల్ రెడ్డి, కొమ్మెర శ్రీనివాస్‌రెడ్డి, చెరుకు రవీందర్‌రెడ్డి, పున్నం రవీందర్‌రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు వివరించారు. జనవరి 5న మడికొండలోని రెడ్డి కన్వెన్షన్ సెంటర్‌లో రెడ్డి సంక్షేమ సంఘం సర్వసభ్య సమావేశం, నూతన సంవత్సర డైరీ ఆవిష్కరణ ఉంటుందని వారు తెలిపారు. నూతన కార్యవర్గానికి పలువురు అభినందనలు తెలిపారు.

కేటీఆర్‌పై కేసు నమోదు చేయడంపై నిరసన



కేయూ గేట్‌వద్ద నిరసన తెలుపుతున్న బీఆర్ఎస్వీ నాయకులు

కేయూ క్యాంపస్: ఫార్ములా ఈ – రేసులో ఎమ్మెల్యే కేటీఆర్‌పై కేసు నమోదు చేయడాన్ని నిరసిస్తూ బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో కాకతీయ యూనివర్సిటీ గేట్‌వద్ద నాయకులు శుక్రవారం ఆందోళన చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్వీ కేయూ అధ్యక్షుడు బైరపాక ప్రశాంత్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాచర్ల శరత్‌చంద్ర మాట్లాడుతూ ఫార్ములా ఈ–రేసు కేసులో కేవలం కక్షపూరితంగా కేటీఆర్‌ను జైలుకు పంపాలని ఏసీబీతో ప్రభుత్వం కేసు ఫైల్ చేయించిందని ఆరోపించారు. ఈ సందర్భంగా వారిని పోలీసులు అరెస్ట్ చేసి అనంతరం విడుదల చేశారు. హనుమకొండ, వరంగల్ జిల్లాల బీఆర్ఎస్వీ జిల్లా కోఆర్డినేటర్లు ఆరూరి రంజిత్, నాగరాజు, నాయకులు కలకోట్ల సుమన్, గొల్లపెల్లి వీరస్వామి, రాసూరి రాజేష్, మహేష్, రాజుకుమార్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నేతల అరెస్ట్, విడుదల

మామునూరు: బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై ప్రభుత్వం కేసులు పెట్టిన నేపథ్యంలో శుక్రవారం ఉదయాన్నే వరంగల్ 43వ డివిజన్ బీఆర్ఎస్ నాయకులను మామునూరు పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించారు.

ముస్లింలను మోసం చేస్తున్న కాంగ్రెస్



సమావేశంలో మాట్లాడుతున్న నయీమొద్దీన్

- బీఆర్ఎస్ మైనారిటీ నాయకుడు నయీమొద్దీన్

హన్మకొండ: ముస్లిం మహిళలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తోందని బీఆర్ఎస్ మైనారిటీ విభాగం నాయకుడు నయీమొద్దీన్ ఆరోపించారు. హనుమకొండ బాలసముద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో మైనారిటీ నాయకుల సమావేశం శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మైనార్టీ రుణాలు మాయమయ్యాయని విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మంజూరైన మైనారిటీ రుణాలను నిలిపివేశారని, మహిళలకు కుట్టు మిషన్లు అందజేసే కార్యక్రమాన్ని సైతం ఎగవేశారని అన్నారు. మైనార్టీల సంక్షేమాన్ని అమలు చేయడం, హక్కులను కాపాడడంలో సీఎం రేవంత్ రెడ్డి విఫలమయ్యారని విమర్శించారు. సమావేశంలో ఎండీ.గౌస్ ఖాన్, ఇక్బాల్, ఆరిఫ్, హుస్సేన్, అబిద్ హుస్సేన్, సిరాజ్, గౌస్ ఖాన్, ఇస్మాయిల్, సందాని, సలీమొద్దీన్ పాల్గొన్నారు.

హక్కుల సాధనకు ఉద్యమించాలి



మాట్లాడుతున్న ఉప్పలయ్య

న్యూశాయంపేట: హనుమకొండ నార్త్ మండల పరిధిలోని అన్ని రంగాల కార్మికులు తమ హక్కుల కోసం ఉద్యమించాలని సీఐటీయూ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు ఉప్పలయ్య పిలుపునిచ్చారు. రాంనగర్ సీపీఎం కార్యాలయంలో సీఐటీయూ నార్త్ మండల కమిటీ సమావేశం బి.కుమారస్వామి అధ్యక్షతన శుక్రవారం జరిగింది. సమావేశంలో నాయకులు మంద మల్లేషం, కారు ఉపేందర్, పెండ్యాల రవి తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న సమగ్రశిక్ష ఉద్యోగుల సమ్మె



సమ్మెలో పాల్గొన్న సమగ్రశిక్ష ఉద్యోగులు

విద్యారణ్యపురి: విద్యాశాఖలోని తమను విలీనం చేయాలని, మినిమం పేస్కేల్‌ను వర్తింపజేయాలని, సమస్యలను పరిష్కరించాలని సమగ్రశిక్ష ఉద్యోగులు డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించాలని కోరారు. ఈమేరకు హనుమకొండ, వరంగల్ జిల్లాల సమగ్రశిక్ష ఉద్యోగులు హనుమకొండలోని ఏకశిల పార్కువద్ద చేపట్టిన నిరసన దీక్షలు శుక్రవారం కొనసాగాయి. దీక్షలకు గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల సంఘం జిల్లా అధ్యక్షుడు సీతంపెల్లి రవీందర్, టీపీటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నన్నబోయిన తిరుపతి సంఘీభావం తెలిపారు. దీక్షల శిబిరంలో సమగ్రశిక్ష ఉద్యోగుల సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షుడు దొనికన శ్రీధర్‌గౌడ్, ఆయా ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

సనాతన ధర్మం.. ఒక జీవన విధానం



పూజలు చేస్తున్న భక్తులు

వరంగల్: సనాతన ధర్మం అంటే ఒక జీవన విధానమని, అది ఒక మతానికి, ఒక భక్తికి సంబంధించింది మాత్రమే కాదని, పూర్వకాలంలో భారతీయులు ఆచరించిన ధర్మమని పూజ గురుదేవులు శివానంద మూర్తి అనే వారని ప్రముఖ సినీనిర్మాత పూజ గురుదేవుల రెండో కుమారుడు రాజశేఖర్ గుర్తుచేశారు. సప్తధామంలో శుక్రవారం జరిగిన శివానందమూర్తి 96వ జయంతి ఉత్సవాల్లో భాగంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ భారతీయుడు సనాతన ధర్మాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. దేశ, విదేశాల నుంచి దాదాపు 2,500 మంది శివానందుల భక్తులు జయంతి కార్యక్రమానికి వచ్చారని అన్నారు. కార్యక్రమంలో ప్రొఫెసర్ సుదర్శన్ రావు, మదురై, చెన్నై నుంచి వచ్చిన రమణ, సినీనటులు శివ కందుకూరి, సోమ రామయ్య, త్రిపురనేని గోపీచంద్, ఉమాశంకర్, బాదారపు సదాశివుడు, బండారు సాయినారాయణ పాల్గొన్నారు.

గడువు పొడిగించాలని వినతి

విద్యారణ్యపురి: హనుమకొండలోని కాకతీయ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మైక్రో బయాలజీ విభాగంలో గెస్ట్ లెక్చరర్ నియామకానికి ఒకరోజే గడువు ఇచ్చారని, దీన్ని పొడిగించాలని బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు, కేయూ ఇన్‌చార్జ్ ఆరెగంటి నాగరాజు కోరారు. ఈమేరకు కళాశాల ప్రిన్సిపాల్ రాజారెడ్డికి శుక్రవారం వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో పరిశోధకుడు శృంగారపు విష్ణు, సేవాలాల్ విద్యార్థి సేన రాష్ట్ర ఉపాధ్యక్షుడు తిరుపతినాయక్, రామకృష్ణ పాల్గొన్నారు.

ప్రేమను పంచడమే నిజమైన క్రిస్మస్



పాల్సన్‌రాజ్‌కు కేక్ తినిపిస్తున్న పాస్టర్ క్లింటన్

కాజీపేట రూరల్: ఇతరులపై ప్రేమను పంచడమే నిజమైన క్రిస్మస్ పండుగ అని కరుణాపురం క్రీస్తు జ్యోతి ప్రార్థన మందిరం వ్యవస్థాపకుడు రెవరెండ్ డాక్టర్ సంగాల పాల్సన్‌రాజ్ అన్నారు. వడ్డెపల్లి పింగిలి బాలికల కళాశాల ఆవరణలో హోలీ స్పిరిట్ చర్చి వ్యవస్థాపకుడు రెవరెండ్ పాస్టర్ ఇమ్మడి క్లింటన్ ఆధ్వర్యంలో గురువారం రాత్రి జరిగిన ఐక్య క్రిస్మస్ ఆరాధన పండుగలో పాల్సన్‌రాజ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. బాపూజీనగర్ గెత్సెమనే చర్చి యువత చేసిన నృత్యాలు అలరించాయి.

ఎఫ్‌సీఐలో మినీ క్రిస్మస్ వేడుకలు

కాజీపేట: భారత ఆహార సంస్థ (ఎఫ్‌సీఐ) కార్యాలయంలో మినీ క్రిస్మస్ వేడుకలను డివిజన్ మేనేజర్ ప్రభాకర్ వర్మ శుక్రవారం ప్రారంభించారు. ఉద్యోగులు, సిబ్బందితో కలిసి కేక్ కట్‌చేసి పంపిణీ చేసి, క్రైస్తవులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేనేజర్లు ధీరజ్ కుమార్, శ్రీనివాస్ రెడ్డి, చంద్రయ్య, శ్రీకాంత్ రెడ్డి, శిరీష, మోహన్, ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

హసన్‌పర్తికి రూ.5.80 కోట్లు మంజూరు



ప్రధానమంత్రి నరేంద్రమోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న బీజేపీ నాయకులు

హసన్‌పర్తి: 66వ డివిజన్ హసన్‌పర్తికి స్మార్ట్ సిటీ పథకం కింద రూ.5.80 కోట్లు మంజూరయ్యాయి. ఈమేరకు బీజేపీ నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ ప్రధానమంత్రి నరేంద్రమోదీ చిత్రపటానికి శుక్రవారం పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్, మాజీ ఎంపీటీసీ పిట్టల కుమారస్వామి, పార్టీ డివిజన్ అధ్యక్షుడు తిరుపతి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మారపల్లి రాంచంద్రారెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ చకిలం రాజేశ్వర్‌రావు, రైల్వే బోర్డు సభ్యులు హరిశంకర్, రాజు, నాయకులు సునీల్, రమేష్, వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తంగా

పట్టుదలతో చదివితే లక్ష్యం సుసాధ్యం

హసన్‌పర్తి: బాల్యం నుంచే పట్టుదలతో చదివితే లక్ష్యాన్ని సులభంగా చేరుకోవచ్చని సీడబ్ల్యూసీ సభ్యుడు కుజాంపురం దామోదర్ అన్నారు. పలివేల్పులలోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో సంస్కార వికాసం అనే అంశంపై శుక్రవారం సదస్సు నిర్వహించారు. విద్యారణ్యపురి ఓరుగల్లు రక్షణ సమితి, సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించారు. అసోసియేషన్ కార్యదర్శి తేరాల యుగంధర్, సభ్యులు మలహాల్‌రావు, రవీందర్, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

కార్మికులకు చీరలు, దుప్పట్ల పంపిణీ

కాజీపేట రూరల్: క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని కాజీపేట బాపూజీనగర్‌లో పాస్టర్ దుబాసి జాషువా ఆధ్వర్యంలో పారిశుద్ధ్య కార్మికులకు చీరలు, దుప్పట్లను పంపిణీ చేశారు. బీఆర్ఎస్ అర్బన్ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి గబ్బెట శ్రీనివాస్, శానిటరీ జవాన్ అరికిల్ల వెంకటస్వామి, చిట్యాల మహేష్, కాళేశ్వరం మునినాథ్, గోల్కొండ రమ, మాతంగి రజిని, విజయ, శాంత పాల్గొన్నారు.

మున్సిపల్ సిబ్బందికి బ్లాంకెట్ల పంపిణీ

హన్మకొండ: మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు మండల సమ్మయ్య, సంధ్య దంపతులు బ్లాంకెట్లు పంపిణీ చేశారు. హనుమకొండ ఎన్జీవోస్ కాలనీలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో 58వ డివిజన్ పారిశుద్ధ్య కార్మికులకు బ్లాంకెట్లు అందజేశారు.

వీఎంఆర్‌లో రక్తదాన శిబిరం

మడికొండ: కాజీపేట మండలం రాంపూర్‌లోని వీఎంఆర్ పాలిటెక్నిక్ కళాశాలలో శుక్రవారం రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ హనుమకొండ సహకారంతో ఏర్పాటు చేసిన శిబిరంలో 71మంది పాల్గొని రక్తదానం చేశారు. కార్యక్రమంలో కరుణశ్రీ, వేముగంటి సుకాంత్, కోశాధికారి డాక్టర్ ఎల్లయ్య, ప్రిన్సిపాల్ ప్రదీప్ కుమార్, డాక్టర్ కిషన్‌రావు, శ్రీనివాస్, రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు, అధ్యాపకులు, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూమిగా పరిగణించి బోర్డు పెట్టాలి

న్యూశాయంపేట: ఆజంజాహి మిల్ కార్మికులకు చెందిన స్థలాన్ని ప్రభుత్వ భూమిగా పరిగణించి బోర్డు ఏర్పాటు చేయాలని బీజేపీ వరంగల్ జిల్లా అధికార ప్రతినిధి ఆడెపు వెంకటేష్ డిమాండ్ చేశారు. మిల్ కార్మిక భవనం కబ్జాకు గురికావడానికి ముఖ్యకారకుడు మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ అని ఆగ్రహం చేశారు. కాంప్లెక్స్ నిర్మాణానికి భూమిపూజకు పిలిస్తే మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి వెళ్లడం ఏంటని ప్రశ్నించారు.

ధ్యాన మహోత్సవాలు ప్రారంభం

హన్మకొండ కల్చరల్: పిరమిడ్ స్పిరిచ్యువల్ సొసైటీ మువ్‌మెంట్, ది పిరమిడ్ స్పిరిచ్యువల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న పత్రీజీ ధ్యాన మహాయుగం ధ్యాన మహోత్సవాలు ప్రారంభమయ్యాయి. హనుమకొండ పబ్లిక్‌గార్డెన్‌లో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, నీలిమ దంపతులు ప్రారంభించారు.

‘విజ్ఞాన భారత్’లో విద్యార్థులే కీలకం



పుస్తకాలను అందజేస్తున్న జీవన్‌గౌడ్, తదితరులు

హన్మకొండ అర్బన్: విజ్ఞాన భారత దేశ నిర్మాణంలో విద్యార్థులే కీలక భూమిక పోషించాలని వరంగల్ జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు తీగల జీవన్ గౌడ్ అన్నారు. సామాజిక వేత్త, న్యాయవాది గంధం శివ తల్లిదండ్రులు గోపాల్ – సారమ్మల జ్ఞాపకార్థం సుబేదారి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు ఆల్ ఇన్ వన్ పుస్తకాలను శుక్రవారం పంపిణీ చేశారు. పాఠశాల ఇన్‌చార్జ్ హెచ్‌ఎం సురేష్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో కాంగ్రెస్ నాయకులు కురాకుల భారతి, అడ్వకేట్ ఎర్రం శివశంకర్, హనుమకొండ ఎంఈఓ నెహ్రూనాయక్, ఉపాధ్యాయులు నూతన కంటి బాబు, రమాదేవి, పద్మావతి, బానోత్ రాజు నాయక్, నరేందర్ రెడ్డి, వెంకటేష్ పాల్గొన్నారు.

పేదల స్థలాలను క్రమబద్ధీకరించాలి



మాట్లాడుతున్న సాంబయ్య

కాజీపేట: కబ్జాలో ఉన్న ప్రభుత్వ స్థలాలను 58 జీఓ ప్రకారం నిలువ నీడలేని నిరుపేదల కోసం క్రమబద్ధీకరించడానికి ప్రభుత్వం తగు నిర్ణయం తీసుకోవాలని సీపీఎం మండల కార్యదర్శి ఓరుగంటి సాంబయ్య కోరారు. కాజీపేట 61వ డివిజన్ సిద్ధార్థనగర్ కాలనీలో శుక్రవారం జరిగిన మండల కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి ఆదుకోవాలని సూచించారు. సమావేశంలో మండల కమిటీ సభ్యులు తొట్టె మల్లేశం, తిక్క సాంబయ్య, కూరం దేవేందర్, సునీత, కొట్టె రజిత తదితరులు పాల్గొన్నారు.